క్లుప్తంగా

ముద్రగడను కలసిన పెండెం దొరబాబు


మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పెండెం దొరబాబు

కిర్లంపూడి: మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభాన్ని పిఠాపురం ఎమ్మెల్యే పెండెం దొరబాబు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కిర్లంపూడిలోని ముద్రగడ నివాసానికి వెళ్లి పలు విషయాలపై ముద్రగడతో చర్చించారు. అనంతరం పెండెం దొరబాబు మాట్లాడుతూ ప్రజాభిమానం కలిగిన ముద్రగడ పద్మనాభం వంటి నాయకుడు వైఎస్సార్ సీపీలోకి రావడంతో పార్టీకి మరింత బలం చేకూరుతుందన్నారు. వైఎస్సార్ సీపీలో ముద్రగడకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఉన్నత స్థానం కల్పిస్తారన్నారు. పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు, పెండెం దొరబాబు అనుచరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

తుని రూరల్: ఎస్.అన్నవరంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులకు బుధవారం రోటరీ క్లబ్ ప్రతినిధులు పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాల హెచ్ఎం వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో రోటరీ క్లబ్ ప్రతినిధులు 98 మంది పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని రోటరీ క్లబ్ అధ్యక్షుడు కేఎస్ఎల్ఎస్ వర్మ, కార్యదర్శి కె.కిషోర్‌రెడ్డి సూచించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రతినిధులు కె.ఈశ్వర్ గణేష్, సీహెచ్ మంగరాజు, ఎం.వివేకానంద్, ఎస్.వీర్రాజు, జి.బుచ్చిరాజు, వై.రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉచిత రక్తదాన శిబిరం

ఏలేశ్వరం: నేషనల్ ల్యాబ్ టెక్నిషియన్ డేను పురస్కరించుకుని పట్టణంలో బుధవారం ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ల్యాబ్ టెక్నిషియన్ మోర్త వెంకటేష్ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ ల్యాబ్ టెక్నిషియన్లు ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక యువకులు 30 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి శైలజ, వైద్యురాలు సౌమ్య, ల్యాబ్ టెక్నిషియన్లు పాల్గొన్నారు.

హెచ్‌ఎంలకు సోషల్ ఆడిట్‌పై శిక్షణ

రౌతులపూడి/శంఖవరం: రౌతులపూడి, శంఖవరం మండలాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, జిల్లా పరిషత్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు బుధవారం సోషల్ ఆడిట్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. మాస్టర్ ట్రైనర్ కె.వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులకు ఆన్‌లైన్‌లో అవగాహన కల్పించారు. స్కూల్ ప్రగతి, మూల్యాంకనం టూల్స్‌లో పొందుపరిచిన ఆల్ డొమైన్స్‌ను వివరించారు. శిక్షణకు పరిశీలకుడిగా సీఎంఓ, ఐఈ కో ఆర్డినేటర్ చామంతి నాగేశ్వరరావు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాసరావు, ఎంఐఎస్ కోళ్ల ఎరకయ్యనాయుడు, సీఆర్‌పీ ఇనకోటి శ్రీనివాసు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయాలి

ఏలేశ్వరం: రైతుల సంక్షేమానికి అధికారులు కృషి చేయాలని ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి కోరారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయంలో బుధవారం ఏఓ జ్యోతి అధ్యక్షతన వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ బుజ్జి మాట్లాడుతూ రైతులు అధిక దిగుబడులు సాధించేలా వ్యవసాయాధికారులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. రైతులకు పంటలతో పాటు ఎరువులు, విత్తనాల వాడకంపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

వైఎస్సార్ సీపీకి విశేష ప్రజాదరణ

శంఖవరం: వైఎస్సార్ సీపీకి ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. మండలంలోని ఎస్.జగ్గంపేటలో గ్రామ సర్పంచ్ బైరా ఉప్పారావు ఆధ్వర్యంలో బుధవారం ఆయన పార్టీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ పర్వత రాజబాబు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టించి పని చేయాలన్నారు. పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింతగా బలోపేతం చేయాలన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా, వరుపుల సుబ్బారావును ఎమ్మెల్యేగా గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో పర్వత వివేక్, ఆచంట వెంకటేశ్వరరావు, మట్ల పద్దరాజు, బైరా ప్రసాద్ పాల్గొన్నారు.

అన్నదానం

గోకవరం: స్థానిక పర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరస్వామి ఆలయం (శివాలయం) వద్ద బుధవారం భారీ అన్నదానం నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల ముగింపును పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నసమారాధన నిర్వహించారు. స్థానిక, పరిసర ప్రాంతాలకు చెందిన ఐదు వేల మంది భక్తులు పాల్గొని స్వామివారి అన్నప్రసాదం స్వీకరించారు.

పేదల సొంతింటి కల సాకారం


ఏలేశ్వరంలో మహిళలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ అనంతబాబు, కో ఆర్డినేటర్ వరుపుల

- ఎమ్మెల్సీ అనంతబాబు, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల
- ఏలేశ్వరంలో పేదలకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ

ఏలేశ్వరం: పేదల సొంతింటి కలను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సాకారం చేస్తున్నారని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు అన్నారు. స్థానిక కోనేటిబడి ఆవరణలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి అధ్యక్షతన నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకంలో లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు ముఖ్య అతిథులుగా పాల్గొని పట్టణంలోని 2308 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ముఖ్యమంత్రి పార్టీలు, కులమతాలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేశారన్నారు. మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహిళల పక్షపాతి అన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సంక్షేమ ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు ఇళ్లపట్టాలు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ కె.శివప్రసాద్, తహసీల్దార్ రంగారావు, వైస్ చైర్‌పర్సన్లు శిడగం త్రివేణి, మసిరపు బుజ్జి, పార్టీ నేతలు వరుపుల సూరిబాబు, శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, సుంకర రాంబాబు, తొండారపు రాంబాబు, పైల విజయ్‌కుమార్, దళే కిషోర్, జువ్విన వీర్రాజు, మలకల వేణు, తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయం

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం
- జగ్గంపేటలో లబ్ధిదారులకు చేయూత చెక్కుల పంపిణీ


జగ్గంపేటలో మహిళలకు చేయూత నమూనా చెక్కు అందజేస్తున్న తోట నరసింహం

జగ్గంపేట: మహిళల ఆర్థికాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తోందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మహిళలకు వైఎస్సార్ చేయూత చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. తోట నరసింహం ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని 4337 మంది లబ్ధిదారులకు రూ.8.13 కోట్ల విలువైన నమూనా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ మహిళలకు ఆసరా, చేయూత, అమ్మ ఒడి వంటి పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. జగన్ చేసిన మేలును గుర్తుంచుకుని వచ్చే ఎన్నికలలో ఆయనను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్తులూరి నాగబాబు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి ఒమ్మి రఘురాం, యువనేత తోట రాంజీ ,వైఎస్సార్ సీపీ నేతలు అత్తులూరి సాయిబాబు, గఫూర్, రావుల గణేష్ రాజా తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక సావలంబనకు కృషి

తొండంగి: మహిళల ఆర్థిక సావలంబనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో బుధవారం వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో వైఎస్సార్ చేయూత నాల్గో విడత చెక్కుల పంపిణీ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని 5714 స్వయం సహాయక సంఘాలకు రూ.10.71 కోట్ల విలువైన నమూనా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కొయ్యా మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి, వైస్ ఎంపీపీ నాగం గంగబాబు, మండల కన్వీనర్ బద్ది నూకరాజు, ఎంపీడీఓ పసపులేటి సతీష్, ఏకేపీ ఏపీఎం వై.సత్తిబాబు, వైఎస్సార్ సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడు గాబు రాజు, మత్స్యకార విభాగం నియోజకవర్గ కన్వీనర్ మేరుగు ఆనందహరి, మండల సమన్వయ కమిటీ సభ్యుడు బెక్కం చంద్రగిరి, పార్టీ నాయకులు దడాల విజయ్, అంగుళూరి సుశీలరాణి, ఆరుమిల్లి ఏసుబాబు పాల్గొన్నారు.


తొండంగిలో మహిళలకు నమూనా చెక్కు అందజేసిన తుని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాకినీడి బాబు

ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ

కిర్లంపూడి: మండలంలోని వీరవరంలో పలువురు మహిళలకు బుధవారం ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేశారు. ప్రధానమంత్రి ఉజ్వల యోజనలో మంజూరైన గ్యాస్ కనెక్షన్లను వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా తోట నరసింహం మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం తోట వాణి, తోట రాంజీ, తోట శ్రీనిధి వీరవరం గ్రామానికి చెందిన పలువురు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేసిన ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తోట బాబ్జీ, గఫూర్, ఒలేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయం

ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

కిర్లంపూడి: గ్రామ స్వరాజ్య స్థాపనే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. మండలంలోని గోనేడలో రూ.87.20 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయాలు, రూ.1.14 కోట్లు జల్ జీవన్ మిషన్ నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్‌ను బుధవారం ఎమ్మెల్యే చంటిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి 12 ప్రభుత్వ శాఖల సిబ్బందిని నియమించారన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు సుమారు 500 రకాల ప్రభుత్వ సేవలు అందుతున్నాయన్నారు. గ్రామ సచివాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ, గోనేడ సర్పంచ్ అల్లు విజయ్‌కుమార్, ఎంపీటీసీ అల్లు శివరామకృష్ణ, మోటేపల్లి లక్ష్మీగణేష్, అరట వెంకన్నబాబు, చదలవాడ బాబీ, సూతి శ్రీను, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.


గోనేడలో వాటర్ ట్యాంక్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు

ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

- మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు శంకర్ మల్లిక్
- తునిలో ఎన్నికల ప్రచారం

తుని: ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి దాడిశెట్టి రాజా తనయుడు, యువ నేత దాడిశెట్టి శంకర్ మల్లిక్ కోరారు. పట్టణంలోని 18వ వార్డు పెద్దవీధిలో బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఏలూరి సుధారాణితో కలిసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గడప గడపకూ వెళ్లి వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం, అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ప్రజల హృదయాలను గెలుచుకున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేసిన మంత్రి దాడిశెట్టి రాజాను వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ యువజన విభాగం తుని నియోజకవర్గ అధ్యక్షుడు ఏలూరి బాబు, పార్టీ పట్టణశాఖ అధ్యక్షుడు రేలంగి రమణాగౌడ్, గాంధీ సత్రం చైర్మన్ అనిశెట్టి సూర్యచక్రరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ అల్లాడ దివాణం, జేసీఎస్ కన్వీనర్ పామర్తి మహేష్, జిల్లా వక్ఫ్‌బోర్డు వైస్ చైర్మన్ షేక్ ఖ్వాజా, కౌన్సిలర్ బుడ్డిగ దారేష్, నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

నామినేషన్ల ప్రక్రియ కీలకం

- తుని నియోజకవర్గ ఎన్నికల అధికారి రామలక్ష్మి

తుని/తుని రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ పత్రాలు నింపడం, దాఖలు చేసే ప్రక్రియ కీలకమని తుని నియోజకవర్గ ఎన్నికల అధికారి కేవీ రామలక్ష్మి అన్నారు. తుని రెవెన్యూ కార్యాలయంలో బుధవారం వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈఆర్వో రామలక్ష్మి మాట్లాడుతూ నామినేషన్ దరఖాలకు రెండు రోజుల ముందే పత్రాలను సిద్ధం చేసుకోవాలన్నారు. ప్రతి కాలమ్‌లో వివరాలు రాయాలని, ఖాళీలు ఉంచరాదన్నారు. నామినేషన్ పత్రాల్లో ప్రతి పేజీ చివరిలో నోటరీ సంతకం చేయాలన్నారు. ఎన్నికల ఖర్చుల నిమిత్తం ప్రత్యేకంగా బ్యాంకు అకౌంట్ తెరవాలన్నారు. నామినేషన్ పత్రాలను తెలుగులోనే నింపాలని, అభ్యర్థిని ప్రతిపాదించే ఓటర్లు అక్షరాస్యత కలిగిఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఏఈఆర్వోలు భరత్‌రెడ్డి, విజయ్‌రాజు, బాలకృష్ణారెడ్డి, వెంకట్రావు, ఎలక్షన్ డీటీ ప్రదీప్ కుమార్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై సమీక్ష

తుని తహసీల్దార్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణపై అధికారులతో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామలక్ష్మి బుధవారం సాయంత్రం సమీక్షించారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటీనీ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన తదితర అంశాలపై చర్చించారు. ప్రశాంత వాతవరణంలో ఎన్నికల నిర్వహణకు ప్రణాళిక రూపొందించాలని తహసీల్దార్లు, పోలీసులను రామలక్ష్మి ఆదేశించారు.

పార్టీ విజయానికి కృషి చేయాలి

- వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం
- రాజుపాలెంలో పార్టీ కార్యాలయం ప్రారంభం

కిర్లంపూడి: వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం పిలుపునిచ్చారు. మండలంలోని రాజుపాలెంలో సచివాలయాల మండల కన్వీనర్ జోకా శ్రీను అధ్యక్షతన ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య బేదాభిప్రాయాలు లేకుండా సమన్వయంతో పని చేయాలన్నారు. పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ యువ నాయకుడు తోట రాంజీ, పార్టీ మండల ఇన్‌చార్జి తోట బాబ్జీ, పార్టీ మండల అధ్యక్షుడు పెనగంటి రాజేష్, దోమాల గంగాధర్, తోట అయ్యన్న, గొరకపూడి గోపీనాథ్, తోట వరహాలియ్య తదితరులు పాల్గొన్నారు.


రాజుపాలెంలో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ప్రారంభించిన తోట నరసింహం

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు

గోకవరం: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు అందాయని వైఎస్సార్ సీపీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి తోట నరసింహం సతీమణి తోట వాణి, కోడలు శ్రీనిధి అన్నారు. మండలంలోని గాదెలపాలెంలో బుధవారం సాయంత్రం వారు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటికీ ప్రజలకు ప్రభుత్వ పథకాలు వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని, ఎమ్మెల్యేగా తోట నరసింహాన్ని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు, సర్పంచ్ కమ్మెల అచ్చిబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, జోనల్ ఇన్‌చార్జి గుల్లా ఏడుకొండలు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, సమ్మెటి నాని, నరాలశెట్టి నర్సయ్య పాల్గొన్నారు.

ఎన్నికలకు సహకరించండి

కోటనందూరు: వచ్చే సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని ఎస్సై శంకర్ కోరారు. జిల్లా ఎస్పీ ఎస్.సతీష్‌కుమార్, పెద్దాపురం డీఎస్పీ లతాకుమారి ఆదేశాల మేరకు బుధవారం స్థానిక జగన్నాథపురం సెంటర్లో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై శంకర్ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లోకి రానున్న నేపథ్యంలో వాహనదారులంతా ఎన్నికల నిబంధనలు విధిగా పాటించాలన్నారు. ఎన్నికల నియమావళి అతిక్రమిస్తే ఎంతటి వారిపైనైనా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికలు సజావుగా జరిగేందుకు పోలీసులకు సహకరించాలని కోరారు.

వాహనాల తనిఖీ

తుని: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు వాహనాలను తనిఖీ చేస్తున్నట్టు తుని సీఐ గీతా రామకృష్ణ తెలిపారు. స్థానిక శ్రీనివాసా సెంటర్లో బుధవారం సాయంత్రం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఎటువంటి నగదు దొరకలేదన్నారు. ప్రజలకు ఇతర ప్రాంతాలకు నగదు తీసుకువెళ్తే సంబంధిత పత్రాలు చూపించి సహకరించాలని ఆయన కోరారు.

మరోసారి సీఎం జగన్‌కు పట్టం కట్టాలి

- ఎమ్మెల్సీ అనంతబాబు, వైఎస్సార్ సీపీ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు
- పరిమితడకలో గడప గడపకూ..

ఏలేశ్వరం: రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే సీఎం జగన్‌కు మళ్లీ పట్టం కట్టాలని ఎమ్మెల్సీ అనంత ఉదయభాస్కర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు అన్నారు. మండలంలోని పరిమితడకలో బుధవారం వారు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో జరిగిన అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ వైఎస్సార్ సీపీ ప్రభుత్వం రావాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు అడపా పార్థసారథి, పల్లెల బ్రహ్మాజీరావు, బంటుపల్లి ప్రసాద్, కస్తూరి అప్పలరాజు, నానిశెట్టి లోవరాజు, సఖిరెడ్డి బుజ్జి తదితరులు పాల్గొన్నారు.


పరిమితడకలో పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న అనంతబాబు, వరుపుల సుబ్బారావు

వైఎస్సార్ సీపీలో చేరికలు

మండంలోని జె.అన్నవరం, పరిమితడక గ్రామాలకు చెందిన 100 మంది బుధవారం వైఎస్సార్ సీపీలోకి చేరారు. వారికి ఎమ్మెల్సీ అనంతబాబు, కో ఆర్డినేటర్ వరుపుల పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొండపల్లి వెంకటేశ్వరరావు, కాలారి సత్తిబాబు, కాకరపల్లి వీరంశెట్టి, సర్పంచులు పాల్గొన్నారు.

పాఠశాలలో డీఈఓ తనిఖీలు

కిర్లంపూడి: మండలంలోని వీరవరం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం జిల్లా విద్యాశాఖాధికారి పిల్ల రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో రికార్డులు తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించి, విద్యార్థులతో కలసి భోజనం చేశారు. పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన కల్పించారు. ఎంఈఓలు టి.జోసెఫ్, ఎం.చిన్నారావు, హెచ్ఎం ఎస్.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదం

గండేపల్లి: మండలంలోని సీలాద్రిరావుపేటలో బుధవారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అగ్ని ప్రమాదం సంభవించి రూ.5 లక్షల ఆస్తినష్టం వాటిల్లినట్టు అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. గ్రామంలోని గోకవరం రోడ్డును ఆనుకుని ఉన్న బర్ల వెంకటరమణకు చెందిన దాబా ఫస్ట్ ఫ్లోర్‌లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో మంటల వ్యాపించారు. ఫ్రిజ్, ఏసీ, ఫర్నీచర్, సీలింగ్ ఫ్యాన్లు, తదితర సామగ్రి కాలిపోయాయి. అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

మాజీ ఎమ్మెల్యే చిట్టిబాబు సేవలు మరువలేనివి

శంఖవరం: దివంగత నేత, మాజీ ఎమ్మెల్యే పర్వత చిట్టిబాబు ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని మాజీ ఎమ్మెల్యే పర్వత బాపనమ్మ, ఎంపీపీ పర్వత రాజబాబు అన్నారు. శంఖవరంలో బుధవారం చిట్టిబాబు వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పర్వత జానకీదేవి, పర్వత వివేక్, ఆచంట వెంకటేశ్వరరావు, పడాల దొంగబాబు, బొమ్మిడి లిల్లియ్య, రేలంగి సూరిబాబు పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ

ప్రత్తిపాడు రూరల్: మండలంలోని ఒమ్మంగిలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ యల్లపు గుర్రాజు ఆర్థిక సాయంతో సుమారు 100 మంది మహిళలకు చీరలు అందజేశారు. సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చి అప్పలరాజు యాదవ్, నియోజవర్గం ప్రధాన కార్యదర్శి ఒమ్మి గంగరాజు, నియోజవర్గం అధ్యక్షులు మదిన నూకరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల వీరస్వామి పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

గోకవరం: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందని వైఎస్సార్ సీపీ నాయకుడు సుంకర వీరబాబు అన్నారు. గోకవరంలో పలు ప్రాంతాల్లో డ్రైనేజీల నిర్మాణానికి బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. మండల పరిషత్ నిధులతో ఈ పనులు చేపట్టారు. డ్రైవర్స్‌కాలనీలో సాయిబాబా ఆలయం వద్ద ప్రధాన డ్రైనేజీ, మురళీనగర్‌లోని 11వ వార్డు, అచ్చియ్యపేటలోని రామాలయం వీధి, రైస్ మిల్లు వీధిలోని డ్రైనేజీ పనులను ప్రారంభించారు.

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల ప్రదర్శన

ప్రత్తిపాడు రూరల్: ప్రకృతి వ్యవసాయ ఉత్పతులను వినియోగించడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎలియాజర్ అన్నారు. మండలంలోని ఒమ్మంగిలో బుధవారం ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పండించిన ఆహార ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. గ్రామానికి చెందిన వెన్నెల, స్వయం కృషి, గిరిజన గ్రామ సమాఖ్య సంఘాల సభ్యులకు పకృతి వ్యవసాయం ద్వారా పండించిన ఆహార ఉత్పత్తులు పెసర, మినుప పప్పు, వేరుశనగ, కొర్రలు, రాగి పిండి, బెల్లం, చిరుధాన్యాలను విక్రయించారు.

గీతాంజలి మృతికి నిరసనగా కొవ్వొత్తుల ర్యాలీ

ఏలేశ్వరం: టీడీపీ సోషల్ మీడియా పోస్టింగులకు బలైపోయిన గీతాంజలి మృతికి నిరసనగా పట్టణంలో బుధవారం వైఎస్సార్ సీపీ శ్రేణులు కొవ్వొత్తుల ర్యాలీ చేశారు. వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో స్థానిక బాలాజీ చౌక్ నుంచి మెయిన్ రోడ్ మీదుగా ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా కో ఆర్డినేటర్ వరుపుల మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో సంక్షేమ పథకాలు అందుకున్న గీతాంజలిని టీడీపీ సోషల్ మీడియా వేధించడం దారుణమన్నారు. సోషల్ మీడియా వేధింపులు తాళలేక ఆమె ఆత్మహత్య చేసుకుందన్నారు. గీతాంజలి మృతికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలని కోరారు. తొలుత ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో ఎంపీపీ గోళ్ల కాంతిసుధాకర్, జెడ్పీటీసీ సభ్యురాలు బెహరా రాజరాజేశ్వరీ, పార్టీనేతలు శిడగం వెంకటేశ్వరరావు, అలమండ చలమయ్య, సామంతుల సూర్యకుమార్, అడపా పార్థసారథి, వాగు బలరామ్, దళే కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో కొవ్వొత్తుల ర్యాలీ చేస్తున్న కో ఆర్డినేటర్ వరుపుల, పార్టీ శ్రేణులు

టీడీపీ, జనసేన వికృత చేష్టలకు గీతాంజలి బలి

గోకవరం: టీడీపీ, జనసేన సోషల్ మీడియా వికృత చేష్టలకు గీతాంజలి అనే మహిళ బలైందని వైఎస్సార్ సీపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్ అన్నారు. గోకవరం మండల పరిషత్ కార్యాలయంలో పార్టీ నాయకులు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిపొందిన ఓ బీసీ మహిళ తన ఆనందాన్ని వ్యక్తం చేయగా దానిపై టీడీపీ, జనసేన సోషల్ మీడియా రాబందులు వికృత చేష్టలతో విరుచుకుపడి ఆమెను పొట్టన పెట్టుకున్నారన్నారు. తమ కుటుంబానికి అన్ని పథకాలు వస్తున్నాయని, తన సొంతింటి కలను ముఖ్యమంత్రి సాకారం చేశారని ఎంతో ఆనందంగా చెప్పిన ఆ మహిళను సోషల్ మీడియా సాక్షిగా చిత్రవధకు గురి చేశారన్నారు. దీనికి తట్టుకోలేక ఆమె ఆత్మహత్య చేసుకుంటే బాధపడాల్సింది పోయి ఆమె మరణాన్ని కూడా రాజకీయం చేయడం దారుణమన్నారు. అన్యాయంగా గీతాంజలిని బలిగొన్న వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తొలుత గీతాంజలి ఆత్మశాంతికు శాంతి కలగాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర వీరబాబు, సొసైటీ చైర్మన్ దాసరి చినబాబు, మండల కన్వీనర్ పాటి రాంబాబు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కర్రి సూరారెడ్డి, నరాలశెట్టి నర్సయ్య, తోలేటి రాంప్రసాద్, టౌన్ కన్వీనర్ వీర్ల వెంకటేశ్వరరావు, బిజ్జి రాజు తదితరులు పాల్గొన్నారు.



గోకవరంలో మాట్లాడుతున్న ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శి వరసాల ప్రసాద్, పార్టీ నాయకులు